క్లుప్తంగా

98 శాతం పింఛన్ల పంపిణీ

గంపలగూడెం: అక్టోబర్ నెలకు సంబంధించి మండలంలో 21 గ్రామ సచివాలయాల పరిధిలో 98శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ సామాజిక పింఛన్ లబ్ధిదారులు 11,728 మందికి పంపిణీ చేసేందుకు అవసరమైన రూ.3,23,89,250 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ఆది, సోమవారాల్లో సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు పంపిణీ చేశారు.

మహాప్రసాదం లడ్డూ రూ.36 వేలు



ఊటుకూరు(గంపలగూడెం): వినాయక చవితి సందర్భంగా గంపలగూడెం మండలం ఊటుకూరులో గణనాథుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మహాప్రసాదం లడ్డూను ఎస్.వెంకటనారాయణ సోమవారం రూ.36 వేలకు పాడుకున్నారు. లడ్డూను ఎంపీటీసీ సభ్యురాలు ఆలపాటి సునీత, వైఎస్సార్ సీపీ నేతలు అందజేశారు. అనంతరం వినాయక ప్రతిమను గ్రామంలో ఊరేగించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఊటుకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలపాటి ఉమా, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్ల పంపిణీ



గౌరంపాలెం(విస్సన్నపేట): మండలంలోని తాతకుంట్ల పంచాయతీ గౌరంపాలెం మండల పరిషత్ ప్రాథమిక (ఉర్దూ) పాఠశాల విద్యార్థులకు తాతకుంట్ల గ్రామస్తుడు కె.విష్ణువర్ధనరావు గాంధీ జయంతి సందర్భంగా రైటింగ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్, షటిల్ బ్యాట్‌లను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మేడా తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ కాలీషా, పాపారావు, హెచ్‌ఎం సయ్యద్ ముస్తాక్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మైలవరం: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డేటా ఎంట్రీ ఆపరేటర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు సీహెచ్ సాయి రమేష్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకురాలు సరితరాణి తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేస్తూ మైలవరంలోని గాంధీ గ్రంథాలయంలోని మహాత్ముని విగ్రహానికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. యూనియన్ నాయకులు సాయి రమేష్, సరితారాణి ఏ.జమలయ్య, రాము, సీహెచ్ సుమ చైతన్య, పార్ట్‌టైమ్ టీచర్స్, న్యాయవాది ఆర్ రమేష్, చాట్ల సుధాకర్ పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గోసవీడు(గంపలగూడెం): గంపలగూడెం మండలం గోసవీడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యులు, స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొని రోగులకు వైద్యసేవలు అందజేస్తారని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుని ఉచిత వైద్యసేవలు పొందాలని కోరారు.

ఆగిరిపల్లిలో..

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి గ్రామ సచివాలయం-2 పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

గొల్లపల్లిలో..

నూజివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గొల్లపల్లి-2 గ్రామ సచివాలయం పరిధిలో వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని క్యాపో సొసైటీ అధ్యక్షుడు, 5వ వార్డు కౌన్సిలర్ దయాసాగర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా క్యాపో సొసైటీ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు.


గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం



మైలవరంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



నూజివీడులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



ఎ.కొండూరు మండలం ఖమ్మంపాడులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

మైలవరం: జాతిపిత మహాత్మా గాంధీ జీవితం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నూజివీడు రోడ్డులోని మహాత్ముని విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాయితీతో కూడిన ఆయన పోరాట పటిమ ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందన్నారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఎం. శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హరిప్రసాద్, స్థానిక ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎం పీ గోపాల్ మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎ.కొండూరులో..

ఎ.కొండూరు: మండలంలోని ఖమ్మంపాడు జెడ్పీ ఉన్నతపాఠశాలలో గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కె. రక్షణనిధి సోమవారం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్యా గనియా, వైఎస్ ఎంపీపీలు శివారెడ్డి, పద్మ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని పలు కార్యాలయాల్లో సోమవారం నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, సుందరకుమార్, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ రేగళ్ల మోహన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గత్తం నాగేశ్వరరావు, విజయవాడ దుర్గామల్లేశ్వర దేవస్థాన పాలకవర్గ సభ్యుడు దేవిశెట్టి బాలకృష్ణ, నడిం తిరువూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ గజ్జల సీతారామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగోటి ఆదినారాయణ, పాపారావు, శ్రీనివాసరావు, ఏసురత్నం తదితరులు నివాళులర్పించారు. నగరపంచాయతీ కార్యాలయంలో కూడా కౌన్సిల్‌సభ్యులు, అధికారులు గాంధీ జయంతి నిర్వహించారు. ఐడియాస్ సేవాసంస్థ, సిద్ధార్థ స్కూల్, వాహినీ ఇంజనీరింగ్ కళాశాలల్లో గాంధీ జయంతి జరిపారు.

నూజివీడులో..

నూజివీడు: స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ అవలంబించిన అహింసా మార్గం ఆదర్శనీయమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని శాసన సభ్యుని కార్యాలయంలో సోమవారం జాతిపిత చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీఎం జగన్ గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, కౌన్సిలర్లు దాసరి మారు అప్పాజీ, మీర్ అంజాద్ ఆలీ, నవుడు నాగమల్లేశ్వరరావు, నాయకులు షేక్ మస్తాన్ వలీ, మేకాల అనిల్, కాలి సుగుణరావు, షేక్ గబ్బర్, చారుగుండ్ల శ్రీను, రామిశెట్టి రవితేజ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో..

పట్టణంలోని ట్రిపుల్ ఐటీలో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు జాతిపిత చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ఎస్ఎస్‌వీ గోపాలరాజు, ఏఓ పి.ప్రదీప్ కుమార్, డీన్ అకడమిక్స్ బి.లక్ష్మణరావు, సెంట్రల్ డీన్ శ్రావణి, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటరావు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లోని జాతిపిత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు దోనపాటి జనార్దనరావు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

తిరువూరు: గాంధీ జయంతిని పురస్కరించుకుని తిరువూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి అనాథాశ్రమంలో సోమవారం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ చైర్మన్ అడుసుమల్లి సుబ్రహ్మణ్యం, సభ్యులు ప్రకాశరావు, నాగబండి శ్యాంప్రకాష్, గంజా కృష్ణమోహన్, రామసీత పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, ఈఓపీఆర్డీ ఝాన్సీరాణి తదితరులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయం, స్థానిక గ్రామ సచివాలయం, కలగర గ్రామ సచివాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: గంపలగూడెం బస్టాప్ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చిన్న సత్యంబాబు, మాజీ అధ్యక్షుడు కాజా రవికుమార్, కొల్లా రాజా, వాసవీ సేవాదళ్ కన్వీనర్ చారుగుండ్ల హనుమంతరావు, మాజీ ఎంపీపీ కోట దాసు, వర్తకసంఘం అధ్యక్షుడుసుబ్బారావు పాల్గొన్నారు.

గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి జాతిపిత చిత్రపటానికి నివాళులర్పించారు. తునికిపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చాట్రాయిలో..

చాట్రాయి: గాంధీ ఆశయాలను కాపాడుకుందామని ఏపీ కో-ఆపరేటివ్ యూనియయన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయి పీహెచ్‌సీలో సోమవారం నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు దామెర ప్రసాదుబాబు, పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఏఓ మురళీమోహనరావు, సీహెచ్ఓ రమణ పాల్గొన్నారు.



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో గాంధీ జయంతి



గంపలగూడెం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళి



ముసునూరు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ, శాస్త్రికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికి వారధులు మహాత్ములు

ముసునూరు: గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి భారత రత్నాలుగా చరిత్రలో నిలిచారని ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి సుబ్బారావు అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాలు, సచివాలయాల వద్ద గాంధీ, దేశ రెండో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ, నాయకులు, అధికారులతో కలసి నిర్వహించారు.



రెడ్డిగూడెంలో గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: మండలంలోని కొత్తమద్దులపర్వ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి సోమవారం గాంధీ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, పాలంకి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలో గాంధీకి నివాళులర్పిస్తున్న సచివాలయ ఉద్యోగులు

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: గాంధీ జయంతి కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధి సచివాలయాల్లో సోమవారం నిర్వహించారు. గుంటుపల్లిలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, సర్పంచ్ భుక్యా కవిత, ఆయా గ్రామాల సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు గాంధీ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. మున్సిపాల్టీలోని సచివాలయాల్లో ఉద్యోగులు గాంధీ జయంతి నిర్వహించి స్వచ్ఛతా హీ ర్యాలీలు జరిపారు.



నూజివీడు ట్రిపుల్ ఐటీలో గాంధీకి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు

స్వరాజ్య స్థాపనకు కృషి

మైలవరం: మహాత్మా గాంధీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు ప్రతిఒక్కరూ తోడ్పడాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు అన్నారు. కళాశాలలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీన్, అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.శివహరిప్రసాద్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాము పాల్గొన్నారు.

- మైలవరం నూజివీడు రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు రఘునాథరెడ్డి, పి. వెంకటేశ్వరరావు నివాళులర్పించారు.

గాంధీ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటింపు

- గొల్లపూడిలోని వైఎస్సార్ సీపీ నేతలు
- గజదొంగకు మద్దతుగా చిల్లర దొంగల దీక్షలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): జాతిపిత మహాత్మగాంధీ ఆత్మకు శాంతి కలగాలని వైఎస్సార్ సీపీ నేతలు మౌనం పాటించారు. గొల్లపూడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీనేతలు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గజదొంగకు మద్దతుగా చిల్లర దొంగలు దీక్షలు టీడీపీ నాయకులు చేయడంతో గాంధీ మహాత్ముని ఆత్మ ఘోషిస్తోందన్నారు. శాంతి కాముకుడు, అహింసావాది, నిరాడంబర జీవితం గడిపిన జాతినేతకు ఈ దొంగ దీక్షలనుంచి ఆత్మ శాంతించాలని వారు మౌనం పాటించారు. టీడీపీ నేతలకు కనువిప్పు కలిగేలా చేసి, తప్పును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పి, దొంగలించిన డబ్బులు ప్రభుత్వానికి చెల్లించేలా బుద్ధి ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు. టీడీపీ నేతల అబద్ధాలు, జిమ్మిక్కులకు కాలం చెల్లిందని, ప్రజలను మోసాలతో మభ్యపెట్టలేరని వారు పేర్కొన్నారు. వేడుకల్లో గొల్లపూడి వైఎస్సార్ సీపీ నాయకులు జి.శివాజీ, కె.సురేష్, వి.సురేష్, బి.వెంకట్రావు, డి.చౌదరి, కె.రామ్మోహన్, జి.సుమన్, ఆదినారాయణ, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుపడిలో స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ

తిరువూరురూరల్: రోలుపడి పంచాయతీలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, ముష్టికుంట్ల పీఏసీఎస్ చైర్‌పర్సన్ బండి రవికుమార్, సాంఘిక సంక్షేమ బోర్డు సభ్యురాలు సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు. సచివాలయం వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వావిలాల సచివాలయంలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ అలవాల రాధ, ఎంపీటీసీ కంచిపోగు లక్ష్మి, మాజీ సర్పంచ్‌కృష్ణయ్య పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: కాలుష్య సమస్యలను తొలగించి, గ్రామాలను పచ్చదనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వచ్ఛతా హీ సేవా, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి నాంది పలికినట్లు ఎంపీడీఓ జి.రాణి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలంలోని సచివాలయాల వద్ద సర్పంచ్‌ల అధ్యక్షతన సోమవారం గ్రామ సభలు నిర్వహించి, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. కొర్లగుంట, బలివే పారిశుద్ధ్యకార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, సర్పంచ్‌లు ఎస్.సత్యనారాయణ, రావు ప్రవీణ, ఎంపీటీసీ సభ్యులు సుందరరావు, రాటాలు, ఈఓపీఆర్డీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే జేవీవీ ఆశయం

కృష్ణలంక(విజయవాడతూర్పు): శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి వ్యాప్తి చేయడమే జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) ప్రధాన ఆశయమని సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో సోమవారం జేవీవీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు సంతాపం తెలిపారు. గేయానంద్ మాట్లాడుతూ సైన్స్‌పై దాడి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో మేధావులు, విద్యావంతులు సమర్థంగా దీన్ని ఎదుర్కోవాలన్నారు. సమావేశంలో శాస్త్ర విజ్ఞానాన్ని రాష్ట్రంలో నలుమూలాల వ్యాప్తి చేయాలని నిర్ణయించారు. 12 విభాగాలకు సబ్ కమిటీ కన్వీనర్లను నియమించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పూర్వ అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాల వితరణ



దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అందజేసిన ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో పారడైజ్‌లోని కృత్రిమ అవయవ కేంద్రంలో ఆంధ్రా బ్యాంక్ శత జయంతి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం విజయవాడ రీజియన్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన పచ్చిగళ్ల అనిల్, కృష్ణా జిల్లాకు చెందిన మునిపల్లి రవికుమార్, కర్నాటి నాగరాజు, ఏలూరు జిల్లాకు చెందిన మరీదు రమేష్, దాసరి శ్రీనివాసరావులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. హీల్ చిల్డ్రన్ హోమ్‌లో 850 మంది విద్యార్థులకు అన్నవితరణ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో తాము ముందుంటామని చెప్పారు. విశ్రాంత జనరల్ మేనేజర్ జీఎస్‌వీ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి.జగన్‌మోహనరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ ముఖ్య సలహాదారు దేవినేని నన్నారాం, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎన్.కృష్ణమోహన్, కేంద్ర నాయకులు, హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, ఉపాధ్యక్షుడు జీడీవీ ప్రసాదరావు, సీఈఓ కూరపాటి అజయ్‌కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఇబ్రహీంపట్నం: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు విన్నవించారు. మైలవరం నుంచి వెళుతున్న ఎమ్మెల్యే వసంతను ఇబ్రహీంపట్నంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ సభ్యులు హఫీజ్, బాషా, డేవిడ్ పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట్రావు కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే ఇచ్చిన పిలుపు మేరకు జర్నలిస్టులు సోమవారం మైలవరంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మన్నే శ్రీనివాసరావు, జర్నలిస్టులు పి.మురళి, ఎస్కె జబ్బార్, చిట్టిబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రక్షణనిధి పర్యటన

విస్సన్నపేట: మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు సోమవారం తెలిపారు.

క్లాప్ మిత్రలకు ఆరోగ్య పరీక్షలు



ముసునూరు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన సోమవారం ముసునూరు పీహెచ్‌సీలో క్లాప్ మిత్రలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు కిరణ్‌కుమార్, ప్రతాప్, ప్రత్యేక వైద్య నిపుణులు భూక్యా కృష్ణ 39 మంది క్లాప్ మిత్రలు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.కృష్ణ కుమారి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, ఏఈలు సత్యప్రసాద్, దుర్గాప్రసాద్, కార్యదర్శులు యోహాన్, ఆరేపల్లి, స్రవంతి పాల్గొన్నారు.

హైస్కూల్లో ఉన్న గోవులన్నీ క్షేమం

ముసునూరు: ముసునూరులో ఉన్న గోవులన్నీ క్షేమంగా ఉన్నట్లు ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి తెలిపారు. స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో ఉంచిన ఆవులు, దూడలను వైఎస్సార్ సీపీ నాయకులు, రైతులు, పశుపోషకులతో కలసి సోమవారం ఆమె పరిశీలించారు. పశువుల్లో అనారోగ్యం పాలైన ఎనిమిది ఆవుల్లో ఐదింటికి ఆరోగ్యం మెరుగుపడగా, మూడు ఆవులు ఇంకా అనారోగ్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. పశు వైద్యాధికారి వెంకట చైతన్య తన సిబ్బందితో కలసి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కొర్లగుంట నుంచి పశువుల మంద కోసం రెండు ట్రాక్టర్ల పచ్చ గడ్డి, ట్యాంకర్లతో తాగునీటిని అందిస్తూ, సంరక్షణ చర్యలు కొనసాగిస్తున్నారు.

గణపతి విగ్రహాల నిమజ్జనం



తిరువూరు: పట్టణంలోని పలు కూడళ్లలో వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన గణపతి విగ్రహాలను సోమవారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. శాంతినగర్, రాజుపేటలో వినాయక విగ్రహాలను మేళతాళాలు, కోలాట నృత్యాలతో కట్టిలేరుకు తరలించి నిమజ్జనం చేశారు. 19వ వార్డులో నవరాత్రి పందిరిలో భక్తులకు అన్నదానం చేశారు.

చిట్టిబాబుకు నివాళి



గంపలగూడెం: ఆర్యవైశ్య ప్రముఖులు, గంపలగూడెం మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొత్తగుండ్ల వెంకటమూర్తినాగేశ్వరరావు(69) సోమవారం మృతి చెందారు. ఈ ప్రాంతవాసులకు చిట్టిబాబుగా చిరపరిచితుడైన ఆయన గంపలగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా కూడా పని చేశారు. చిట్టిబాబు మృతదేహాన్ని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత



మైలవరం: మైలవరం నూజివీడు రోడ్డులోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో గణనాథుని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని మొర్సుమల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుడు మాడపాటి శ్రీనివాసరావు నాయనమ్మ హనుమాయమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.